# తెలంగాణ ప్రభుత్వం

# రాష్ట్రీయ వెదురు మిషన్

# వెదురు పై పరస్పర సమావేశం - పత్రికా ప్రకటన

ఈ రోజు తేదీ 22.07.2019 న తెలంగాణ ఉద్యాన శిక్షణ సంస్థ, రెడ్ హిల్స్, నాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర వెదురు మిషన్ మరియు బ్యాంబు సొసైటి ఇండియా ఆద్వర్యంలో మరియు ఉరవు స్వచ్చంద సంస్థ కేరళ బ్యాంబూ సేద్యం మరియు పరిశ్రమల పై జీవన ఆధారం గత 22 సం రాలు అనుభవాన్ని ఈ  సమావేశంలో పవర్ పాయింట్ ద్వారా తెలియ జేసినారు..

ఇట్టి సమావేశంలో కేరళ నుంచి వచ్చిన ఉరవు ప్రతినిదులు బ్యాంబు నర్సరీ, వెదురు సాగు పద్దతులు మరియు వెదురు ద్వారా జీవనాధార కార్యక్రమాలు, వెదురు కళలు, వెదురు ఉత్పత్తుల తయారీ పై శిక్షణ కార్యక్రమం, వెదురు తో గృహాలంకరణ లాంటి తయారీ విదానాల గురుంచి వివరించి తద్వారా రైతులకు మరియు చేతి పని వృత్తి దారులకు అధిక ఆదాయం పొంద వచ్చునని తెలిపారు మరియు రాబోవు కాలంలో రా మెటీరియల్ అందుబాటు అవగాహన కల్పించటం, రిసర్చ్ డెవలప్మెంట్, ఉత్పత్తి మరియు మార్కెటింగ్ సవాళ్లను అధిగమించాలని తెలియజేసినారు. బ్యాంబూ మిషన్ గత సం అందుబాట్లోకి రావడం జరిగింది కావున అడవి ప్రాంతంలోనే కాక రైతుల పొల్లాలో కూడా వెదురు పెంచుకోవడానికి పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుంది.

ఇట్టి సమావేశంలో వెదురు సాగుకు అయ్యే ఖర్చులో భారత దేశ  ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల  ప్రకారం 50% రాయితీ 3 సం రాలలో 50:30:20 ప్రకారం ఇవ్వడం జరగుతుందని తెలిపారు. కావున రైతులు ఈ పథకాన్ని ఉపయోగించుకొని

వెదురును విరివిగా సాగు చేసి అధిక ఆదాయం పొందాలన్నారు మరియు వెదురు చేతి పని వృత్తిదారులను ప్రోస్తహించుటకు వారికి వృత్తి నైపుణ్య శిక్షణను ఇవ్వనున్నామని తెలిపారు

పై సమావేశంలో శ్రీ ఎల్ వెంకట్రామ్ రెడ్డి గారు ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు మరియు రాష్ట్రీయ వెదురు మిషన్ డైరెక్టర్, ముఖ్య అతిధిగా పాల్గొని ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో వెదురు ఉత్పత్తిని ప్రోత్సహించారు. ఇందు కోసం ఈ బ్యాంబూ మిషన్ ద్వారా టిష్యూ కల్చర్ ప్లాంట్స్ ని రాయితీ లో సరఫరా చేస్తున్నారు. ఇందు మూలముగా మన రాష్ట్రం లో ఉన్న అడవి ప్రాంతం ను పెంచుటకు ఉపయోగకరం అని తెలిపారు. రైతులు నాటిన వెదురు మొక్కలకు రాయితీ అందించబడును.

ఈ సమావేశంలో శ్రీ.జి.వి.కే.రావు, ఛైర్మన్, ప్రగతి రీసార్ట్స్ ఆర్.కె. మెహతా, బ్యాంబో సొసైటి ప్రెసిడెంట్, శ్రీ. టోని పాల్, ఉరవు సిఈఓ , శ్రీ అబ్దుల్లా కుట్టి, ఉరవు, శ్రీ , శ్రీ శ్రీకాంత్ శర్మ, ఎన్ఐఎంఎస్ఎంఈ, మహీంద్రా కమ్యూనిటి సభ్యులు, రైతులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

మిషన్ డైరెక్టర్ మరియు
సంచాలకులు
ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ